




# మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం । 1 । అక్టోబర్ । 2023 । పేజీలు : 8


# విద్యాలయాల నెలవు సిద్దిపేట

- వడివడిగా సిద్దిపేట సర్వతోముఖాభివృద్ధి
- అక్టోబర్ 3న సిద్దిపేట నుండి హైదరాబాద్‌కు రైలు
- ప్రైవేటు ఉపాధ్యాయులకు అండగా ఉంటా
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్, 30, మనం న్యూస్ ప్రతినిధిః విద్యాలయాలకు నెలవు సిద్దిపేట జిల్లా అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తొమ్మిదేళ్ల తెలంగాణ పాలనలో ఒక జిల్లా కేంద్రానికి అవసరమైన విద్యా కేంద్రాలను తెచ్చుకొని సిద్దిపేట జిల్లాను విద్యాహబ్‌గా మార్చామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధికి అందరూ అండగా నిలవాలన్నారు. శనివారం నాడు సిద్దిపేట జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) జగ్గు మల్లారెడ్డి అధ్యక్షతన సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్‌రావు మాట్లాడుతూ ఒకనాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసే రోజులుపోయి సొంత రాష్ట్రం సాధించుకోవడం, జిల్లా ఆకాంక్షను నెరవేర్చుకోవడం, ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా ఉండడంతో సిద్దిపేట విద్యా రంగంలో విప్లవాత్మకమైన ప్రగతిని సాధించిందన్నారు. మెడికల్ కళాశాల బిఎస్సీ అగ్రికల్చర్, బిఎస్సీ నర్సింగ్, హార్టికల్చర్ యూనివర్సిటీ, పారా మెడికల్ మిగతా 2లో..



# మా యావ....
# రైతులంతా బాగుండాలనే



- ఆయిల్ పామ్ సాగు రైతులకెంతో బాగు
- జై కిసాన్ మాట నిజం చేసిన కేసీఆర్ సర్కార్
- మూడు గంటల విద్యుత్ అన్నోళ్లు కావాలా...?
- మూడు పంటలకు నీళ్లిచ్చేటోళ్లు కావాలా?
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్, 30, మనం న్యూస్ ప్రతినిధిః పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ప్రతి ఒక్కరు బాగుండాలని, ముఖ్యంగా రైతులంతా బాగుండాలన్నదే తమ యావ అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. సముద్ర తీర ప్రాంతాల్లో మాత్రమే సాగయ్యే పామాయిల్ పంట ప్రస్తుతం తెలంగాణలో సాగవుతుందంటే దాని వెనుక ఎంత కృషి ఉందో రైతులంటే ఈ సర్కారు ఎంత నిబద్ధతతో పని చేస్తుందో ఒక్కసారి అర్థం చేసుకోవాలన్నారు. కలలో కూడా ఊహించని ఆయిల్‌పామ్ సాగే అనుకుంటే భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పామాయిల్ కర్మాగారానికే నంగునూరు మండలం నర్మెట్ట పునాది కావడం ఇక్కడి ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. శనివారం మిగతా 2లో..

కాలానికి అనుగుణంగా

# మార్పు చెందాలి

2లో

- పారదర్శకంగా విధులు నిర్వహించాలి
- ప్రశాంత వాతావరణంలో కమీషనరేట్
- పోటీతత్వం ఉండాలి: రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్



# మా యావ... రైతులంతా బాగుండాలనే



## విద్యాలయాల నెలవు సిద్దిపేట



మొదటి పేజీ తరువాయి..

కాలేజ్, బి ఫార్మసీ, మహిళా డిగ్రీ కళాశాలలను సాధించుకున్నామని, త్వరలోనే లా కాలేజీని కూడా తెచ్చుకోబోతున్నామన్నారు. ఒకనాడు సిద్దిపేటకు రైలు అనే నినాదం ఎన్నికల హామీగా ఉండేదని, నేడు ఆ హామీ నెరవేరి సిద్దిపేటలో రియల్ రైలు కూత వినిపిస్తుందన్నారు. అక్టోబర్ 3వ తేదీన సిద్దిపేట నుండి హైదరాబాద్‌కు రైలు రయ్‌మంటూ దూసుకెళ్లనుందన్నారు. ప్రభుత్వం విద్యపై ఎంత శ్రద్ధ చూపెడుతున్నా ప్రైవేటు పాఠశాలల పాత్ర కూడా తక్కువ చేయలేమని, 50 శాతానికి పైగా ఇప్పటికీ ప్రైవేటు పాఠశాలల్లోనే చదువుతున్నారన్నారు. ప్రస్తుత పోటీ యుగంలో ఉత్తమమైన సాంకేతిక విద్యను అందించే క్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ పలువురికి విద్య పంచాలనే సంకల్పంతో మరికొంత మందికి ఉద్యోగాలు కల్పించామన్న తృప్తి కోసం ఎంతో మంది ప్రైవేటు పాఠశాలలు నడుపుతున్నారన్నారు. నాటి నుండి నేటి వరకు సిద్దిపేట అభివృద్ధిలో ప్రైవేటు పాఠశాల యాజామన్యం పాత్ర ఎంతో గొప్పదని, రాబోయే రోజుల్లోనూ అభివృద్ధికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరికీ సొంత ఖర్చుతో రూ. 5 లక్షల బీమాను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జనరల్ సెక్రటరీ సంపత్‌కుమార్, ట్రెజరర్ భగవాన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ కృష్ణమాచారి, శ్రీవాణి సత్యం, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

నాడు నంగునూరు మండలం నర్మెట్ట గ్రామ పరిధిలో రూ. 300 కోట్లతో నిర్మించనున్న పామాయిల్ కర్మాగారానికి ఆయిల్‌ఫెడ్ ఎండి. సురేందర్‌రెడ్డి, హార్టికల్చర్ కమీషనర్ హనుమంతారావు, ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డిలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు రైతుల ఆర్థికాభివృద్ధికి పునాదిరాయి పడిందని, అయితే ఇప్పటి వరకు ఉమ్మడి రాష్ట్రంలో భద్రాచలం, ఖమ్మం కొత్తగూడెం వంటి ప్రాంతాలకే పరిమితమైన ఈ పంట కేసీఆర్ మానసపుత్రిక కాళేశ్వరం పూర్తి కావడం, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గౌరవెల్లిలు గోదావరి జలాలతో కళకళలాడుతండడంతో గాలిలో తేమశాతం, పామాయిల్‌తోటల సాగుకు యోగ్యంగా మారిందన్నారు. పామాయిల్ తోటల ద్వారా అధిక లాభాలు సాధించవచ్చన్న మా మాటలు నమ్మి ఇప్పటికే సుమారు 18 వేల ఎకరాల్లో పంటలను సాగు చేయడం, వారి నమ్మకం వమ్ము కాకుండా ఆయిల్ ఫామ్ పామాయిల్ కర్మాగారం ఇక్కడికే రావడం, రైతుల ఆర్థికాభివృద్ధికి పునాదిగా మారిందన్నారు. ఈ ప్రాంతంలో కొత్తకొత్తగా పంటలు వేస్తున్నందున నాలుగేళ్ల వరకు అంతర పంటలు ఎలా వేయాలి, అంతర పంటలు వేసే సమయంలో దుక్కి ఎలా దున్నాలి, నీటిని ఎంత మోతాదు ఇవ్వాలి అనే అంశాలపై జిల్లా యంత్రాంగం హార్టికల్ శాఖలు సమన్వయంతో నేరుగా రైతుల వ్యవసాయ క్షేత్రాల్లోనే అవగాహన సదస్సులు పెడితే మరింత మంది రైతులు పామాయిల్ తోటల సాగుకు ముందుకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఐదేళ్లాగితే సర్కారు లెక్క ఏటా లక్షా యాభైవేల రూపాయలు ఎకరానికి రైతులకు అందుతాయన్నారు. అన్ని వనరులున్న భారతదేశంలో ప్రజల సౌకర్యార్థం అవసరమయ్యే నూనెను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, ఏటా సుమారు 1.56 లక్షల కోట్ల లీటర్ల నూనెను దిగుమతి అవసరం కాగా అందులో లక్షల కోట్ల పామాయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నామన్నారు. బంగారాల్లాంటి భూములు, పుష్కలమైన నీటి లభ్యత, అపారమైన మేధస్సు కలిగి ఉండి పాలకుల దూరదృష్టి లేకపోవడం మూలంగా ఇబ్బందులు పడుతున్నామని, మన దేశంలో దిగుమతి చేసుకోకుండా ఉండాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ పంట సాగు అవసరమని, ఎప్పటికీ డిమాండ్ ఉండే పామాయిల్ పంటను తెలంగాణలో 20 లక్షల ఎకరాలు సాగు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, కేవలం రైతుల ఆర్థికాభివృద్ధితో మాత్రమే కాకుండా పామాయిల్ తోటల ద్వారా గ్రీన్ రెవల్యూషన్ సాధ్యమవుతుందన్నారు. జై జవాన్ జై కిసాన్ అన్న మాటలో భాగంగా జై కిసాన్ మాటను నిజం చేస్తున్న సర్కార్ కేసీఆర్ సర్కార్ అన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలేనని, రాష్ట్రంలో ఉచిత కరెంటంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ఉత్త కరెంటే ఇచ్చిందన్నారు. ఒకనాడు ఈ ప్రాంతంలో మనిషి చనిపోతే అంత్యక్రియల అనంతరం స్నానం చేసేందుకు కూడా కరెంటు ఉండేది కాదని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 24 లక్షల పంపు సెట్లు, కాలువలపై వేల సంఖ్యలో మోటార్లు నడుస్తున్నాయన్నారు. కరెంటు బిల్లులు లేవు, నీటి కరువు అంతకన్నా లేదన్నారు. పాలకుడికి దైవ సంకల్పం అవసరమని, కేసీఆర్ దేవున్ని నమ్మే వ్యక్తి కావడం మూలంగానే తొమ్మిదేళ్లలో ఏ ఒక్క రోజు కరువు జాడలు కనిపించలేదన్నారు.

వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అన్న కోతల కాంగ్రెస్ సర్కారు కావాలో, ఏటా మూడు పంటలకు నాణ్యమైన ఉచిత విద్యుత్‌నిచ్చే కేసీఆర్ సర్కార్ కావాలో ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర గరిమా అగ్రవాల్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్యే వొడితల సతీష్, ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, నర్మెట సర్పంచ అజీజ్, ఎంపిటిసి బాబు తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ చైతన్య సదస్సుకు తరలిన సంఘ సభ్యులు

మిరుదొడ్డి, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః మాదిగల సమస్యల పరిష్కారం కోసం శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మాదిగ చైతన్య సదస్సుకు మిరుదొడ్డి నుండి భారీ సంఖ్యలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి మాదిగ చైతన్య సభ్యులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రకుల పార్టీలకు మాదిగ కులస్తులు బానిలసు కావద్దని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో చైతన్యవంతులై మనకు రావాల్సిన వాటా కోసం పోరాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ చైతన్య సంఘ సభ్యులు ధర్మారం బాబు, ముక్కపల్లి కనకయ్య, ధర్మారం మల్లయ్య, నర్సింలు, ఎల్లయ్యతోపాటు తదితరులు తరలి వెళ్లారు.

## కాలానికి అనుగుణంగా మార్పు చెందాలి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః పోలీస్ వ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయని, సమాజంలో వస్తున్న మార్పులను గమనిస్తూ మనం కూడా మారాలని రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ అన్నారు. శనివారం సిద్దిపేట పోలీస్ కమీషనరేట్‌ను, కన్వెన్షన్ సెంటర్‌ఉన ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీకి అనుగుణంగా ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలన్నారు. గతంలోకన్నా ఇప్పుడు కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు సేవలందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రం మొత్తంలో 750 పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయని, ఏ ఒక్క పోలీస్ స్టేషన్‌లో తప్పు జరిగినా మొత్తం డిపార్ట్‌మెంట్ మీద పడుతుందన్నారు. పారదర్శకంగా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి రోజు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై ప్రజల రక్షణ గురించి ఉన్న చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. పోటీతత్వంతో విధులు నిర్వహించాలన్నారు. క్రైమ్ రేటు తగ్గే విధంగా ప్రతి ఒక్కరు పని





చేయాలన్నారు. కేసును త్వరగా ఛేదించి సరైన సమయంలో ఛార్జిషీట్ వేయాలన్నారు. చట్టాలను గౌరవిస్తూ విధులు నిర్వహించాలన్నారు. సీఎం కేసీఆర్ అధునాతనమైన వాహనాలను అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అద్భుతంగా కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించడం జరిగిందన్నారు. సబ్ డివిజన్ స్థాయి నుండి కమీషనరేట్ వరకు ఏర్పాటు చేసుకోవడం అదృష్టకరమని, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆధునిక టెక్నాలజీతో ఉందని సిపి శ్వేతను అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డిసిపి షికాగోయల్, రాజన్న జోన్ డిఐజి రమేష్ నాయుడు, అడిషనల్ డిసిపిలు శ్రీనివాస్‌రావు, మల్లారెడ్డి, రాంచంద్రారెడ్డి, సుభాష్‌చంద్రబోస్, ఏసిపిలు రమేష్, సతీష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలి

## రెవెన్యూ డివిజన్ సాధన దీక్షలో న్యాయవాదులు

చేర్యాల, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించి చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూమిగారి మనోహర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద జేఏసి ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలు 20వ రోజుకు చేరుకన్నాయి. దీక్షలో చేర్యాల ప్రాంత న్యాయవాదులు పాల్గొన్నారు. వారికి జేఏసి ఛైర్మన్ రామగళ్ల పరమేశ్వర్, కో ఛైర్మన్ పుర్మ ఆగంరెడ్డిలు పూలదండలు కండువా వేసి దీక్షలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాల ఒకప్పుడు నియోజకవర్గంగా తాలూకాగా కేంద్రంగా ఉండి నేడు చిన్న మండలంగా కుదించబడి అస్తిత్వాన్ని కోల్పోయి అన్ని మండలాలు హుస్నాబాద్, సిద్దిపేట, రరెవెన్యూ డివిజన్ పరిధిలో కలిపి ఈ ప్రాంతాన్ని ముక్కలు చేయడంతో ఎంతో నష్టం జరిగిందన్నారు. డివిజన్ సాధించే వరకు జేఏసి ఉద్యమానికి న్యాయవాదులు ముందుంటారన్నారు. ఈ దీక్షలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాటికొండ ప్రణీత్, సహాయ కార్యదర్శి పర్వతం రాములు, కోశాధికారి పొన్నం సురేష్, కృష్ణ, ఈసి మెంబర్ కాటం సురేందర్, సీనియర్ న్యాయవాది బూరుగు యాదగిరి, గాజుల రవిందర్, కుర్ర తిరుమలేష్ కుమార్, దాసరి ప్రశాంత్, కడింగుల సౌమ్య, మెరుగు రాజు కూర్చోగా వారికి సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగుసురేష్ గౌడ్, కొంగరి వెంకట్ మావో, ఈరి భూమయ్య బండకింది అరుణ్‌కుమార్, బిజ్జ రాము, పోతుగంటి ప్రసాద్, మేరిండ్ల శ్రీనివాస్, దండ్యాల వెంకట్‌రెడ్డి, కొంగరి వెంకట్‌స్వామి, బోయిని మల్లేశం సంఘీభావం తెలిపారు.







## సంతోషిమాత దేవాలయ హుండీ లెక్కింపు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః సిద్దిపేట పట్టణంలోని పటేల్‌పుర వీధిలోని సంతోషిమాత దేవాలయ హుండీ లెక్కింపును శరభేశ్వర స్వామి దేవస్థానం గ్రేడ్ వన్ కార్యనిర్వహణ అధికారి రవి కుమార్ పరిశీలకులుగా శనివారం హుండీని లెక్కించారు. ఆగస్టు 5వ తేదీ నుండి నేటి వరకు 57 రోజులకు ఐదు హుండీలను లెక్కించగా రూ. 2,20,347లు ఆదాయంగా వచ్చినట్లు ఛైర్మన్ మాంకాల నవీన్‌కుమార్ తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి గ్యాదగోని సత్యనారాయణ గౌడ్, చకిలం అమర్‌నాథ్, కాముని ప్రభాకర్, కళ్యాణి, సువర్ణ, ఎక్స్ అఫీషియో సభ్యులు మధుసూదన్‌శర్మ, ఆలయ పూజారి రామకృష్ణ, సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి ఉత్పత్తులను పెంపొందించడమే లక్ష్యం



నంగునూరు, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః పాడి ఉత్పత్తులను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విజయ పాల డైరీ రైతులను ప్రోత్సహిస్తుందని గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ తిప్పని నాగేందర్‌లు అన్నారు. శనివారం నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో విజయ పల ఉత్పతతదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో పాడి రైతులకు పాలక్యాన్లను విజయ డైరీ సూపర్‌వైజర్లు లింగం, రామస్వాలతో కలిసి వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులను ఆర్థింగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనేరాష్ట్ర ప్రభుత్వం విజయ పాల డైరీరైతులకు పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బిఎంసి ఛైర్మన్ రాజు, రాజేందర్, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు బైరి రాజు, పాలకవర్గ సభ్యులు పాడి రైతులు సతీష్, సంపత్, శ్రీహరి, సాయిలు, మల్లయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, వెంకటేష్, మురళి, సదానందం, రాజయ్య, రజనీకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డులకు నోటీసులు పంపించడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం

### బిఎస్‌పి సిద్దిపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈర్ల మల్లేశం ముదిరాజ్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః వేతనం రాలేదని ప్రాణాలు కోల్పోయిన రవిందర్‌కు మద్ధతుగా హోంగార్డులు నిరసన తెలిపితే వారికి నోటీసులు పంపించడం ప్రభుత్వ నిరంకుశ ధోరణికి అద్దం పడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీప రధాన కార్యదర్శి ఈర్ల మల్లేశం ముదిరాజ్ అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరైన సమయానికి వేతనం రాలేదని ప్రాణాలు కోల్పోయిన రవిందర్‌కు మద్ధతుగా హోంగార్డులు నిరసన తెలిపినందుకు ప్రభుత్వం వారందరికీ 41 సిఆర్‌పిసి (ఏ) కింద నోటీసులు పంపిస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. హోంగార్డులకు నోటీసులివ్వడం ప్రభుత్వ కక్ష్యసాధింపు చర్యేనన్నారు. సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో హోంగార్డుల పక్షాన బహుజన సమాజ్ పార్టీ మద్ధతుగా ఉంటుందని, హోంగార్డులకు ఏమైనా జరిగితే మాత్రం ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి రోమాల బాబు, సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ బాబు అశోక్, నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు రమేష్, చిన్నకోడూరు మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, కొమ్ము రాజు, స్థానిక నాయకులు అశోక్ పాల్గొన్నారు.



## వినాయక మండపంలో ఎమ్మెల్యే పూజలు

బెజ్జంకి, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బెజ్జంకి మండలంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలంతా బాగుండాలని, భగ వంతుని ఆశీస్సులుపై అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జన కార్య క్రమాన్ని యువత సంతోషంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. అ నంతరం యూత్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## హెచ్‌పి గ్యాస్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలి

### బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

### జిల్లా వినియోగదారుల ఫోరం విజ్ఞప్తి



దుబ్బాక, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః దుబ్బాక పట్టణంలో గ్యాస్ సిలిండర్ పేలి భవనం కూలిపోయిన ఘటనలో సర్వస్వం కోల్పోయిన బాధిత భవన శిథిలాలను జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు కుంభాల రవిందర్, జిల్లా కార్యదర్శి ఆస ముత్యం, జిలాల ఏసి మెంబర్ దుబ్బాక పర్శరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి శ్రీనివాస్ గౌడ్ నివసముంటున్న భవనం పూర్తిగా దగ్ధమైందని, వారికి ప్రభుత్వ పరంగా ఇన్సూరెన్స్‌ను హెచ్‌పి కంపెనీతో ఇప్పించి న్యాయం చేయాలన్నారు. గ్యాస్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని, నాణ్యతలేని సిలిండర్ వలన పూర్తిగా ఇల్లు ధ్వంసమైందన్నారు. తక్షణమే బాధిత కుటుంబాన్ని ఆదుకొని ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రూ. 90 లక్షలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



చేర్యాల, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దాసరి కళావతి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి జూలై నెలలో ఇచ్చిన హామీని నేటి వరకు నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా మంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని, అప్పటి వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక , వెంకటవ్వ, సరిత, గంగ, చంద్రయ్య, భాగ్య, కనకయ్య, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారథ్యంలో యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్



దౌల్తాబాద్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః యువతకు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాలను చేరుకునేలా, రోడ్డు నియమాలపై అవగాహన కలిగేలా ఎమ్మెల్యే రఘునందన్‌రావు యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించడం జరుగుతుందని దౌల్తాబాద్ మండల బీజేపి నాయకులు పేర్కొన్నారు. ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీలో భాగంగా శనివారం రోజున మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన 20 మంది యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లను జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన మాట మేరకు ప్రతి యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించడం జరుగుతుందన్నారు. కావున యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చట్టబద్ధంగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.



## వినాయక నిమజ్జనంలో అపశృతి

### చెరువులో పడి యువకుడి మృతి



మిరుదొడ్డి, సెప్టెంబర్, 30, మనం న్యూస్‌: వినాయకున్ని చెరువులో నిమజ్జనం చేయడానికి వెళ్లిన యువకుడు మృత్యువాత పడ్డ సంఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చెప్యాల గ్రామానికి చెందిన కంది శ్రీకాంత్ అనే యువకుడు కుమ్మరికుంట చెరువులో వినాయక నిమజ్జనానికి వెళ్లినట్లు తెలిపారు. నిమజ్జనం చేసిన యూత్ సభ్యులు ఒడ్డు చేరుకునేసరికి శ్రీకాంత్ కనిపించకపోవడంతో వెంటనే చెరువులో వెతికినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో శ్రీకాంత్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీకాంత్ శవాన్ని బయటకు తీయడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

**-ఎమ్మెల్యే పరామర్శ**

వినాయక నిమజ్జనంలో భాగంగా చెరువులో పడి మృతి చెందిన కంది శ్రీకాంత్ కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడు శ్రీకాంత్ వినాయక నిమజ్జనం కార్యక్రమంలో చెరువులో పడి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. అతని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయన వెంట మిరుదొడ్డి మండల బీజేపి నాయకులు తదితరులు ఉన్నారు.

## బీజేపి ఏజెంట్‌లా వ్యవహరిస్తున్న గవర్నర్

### గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీలసారం ప్రవీణ్



గజ్వేల్, సెప్టెంబర్, 30, మనం న్యూస్‌: గవర్నర్ కోట ఎమ్మెల్సీలుగా కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రవణ్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంపిక చేసి పంపిస్తే తిరస్కరించడం బడుగు బలహీన వర్గాలను అవమానించడమే అని, శాసన సభలో అల్పసంఖ్యాక వర్గాలైన ఎరుకల సామాజిక వర్గానికి చెందిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సతయనారాయణను సీఎం కేసీఆర్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. కానీ తమిళనాడు బీజేపి పార్టీ అధ్యక్షురాలిగా పని చేసి గవర్నర్‌గా పని చేయడం లేదా బీజేపి పార్టీ బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. వెంటనే గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఎంపిక చేసిన కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రవణ్‌ను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఆమోదించాలని ఏఎంసి డైరెక్టర్ శీలసారం ప్రవీణ్ తెలియజేశారు.

# బీజేపిలో చేరితే బెదిరింపులా..?



దుబ్బాక, సెప్టెంబర్, 30, మనం న్యూస్‌: ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాలరాసే విధంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని, బీజేపిలో చేరిన వాళ్లను బెదిరించడమేమిటని, ఈ విధంగా బెదిరించడం మీ పార్టీ విధానమా అంటూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు మంత్రి హరీష్‌రావును ప్రశ్నించారు. శనివారం దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అక్బర్‌పేట భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన ఆయా పార్టీల నుండి 50 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపిలో చేరే కుటుంబాలకు బిసి బంధు, దళితబంధు, మైనార్టీ బంధు, రేషన్ కార్డు రాదని బిఆర్ఎస్ నాయకులు బెదిరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర మంత్రి హరీష్‌రావు రాష్ట్రంలో ఎక్కడ మీటింగ్ పెట్టినా బీజేపి వాళ్లు వస్తే వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికలు జరిగిన మూడేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడైనా మోటార్లకు మీటర్లు పెట్టారో నిరూపించాలని మంత్రికి సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఉచిత హామీలు మరిచిపోవడానికే ప్రతిపక్షాలపై అసత్య ప్రచారాలు చేస్తుందని, అబద్ధాలెప్పుడూ నిజాలు కావని, నిజాలెప్పుడూ అబద్ధాలు కావని, ప్రజలు గమనిస్తున్నారన్నారు. హరీష్‌రావు చెప్పే పిట్ట కథలు, మాయమాటలను దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లోనే తేల్చి చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మోటార్లకు మీటర్ల ముచ్చట బంద్ చేసి గత పదేళ్లలో ప్రజలకిచ్చిన హామీలు ఏ ఒక్కటైనా అమలు చేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. దళితులను సీఎం చేస్తానని చేయనట్టు అందరికీ డబుల్ ఇండ్లు ఇస్తామని ఇయ్యనట్టు, దళితబంధు ఇస్తామని ఇయ్యనట్టు, బిసి బంధు, పెన్షన్‌లు మంజూరు చేస్తామని చేయనట్టు తీపికబురు కేసీఆర్ ప్రభుత్వం చెప్పబోతోందని ఎద్దేవా చేశారు. ఇతర పార్టీల్లోకి వెళ్తున్న కార్యకర్తలకు సంక్షేమ పథకాలు రావని, బిఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని బెదిరిస్తున్న బిఆర్ఎస్ నాయకుల ప్రచారాలపైకుల, మతాలకు పక్షపాత వైఖరి రాగద్వేషాలకు తావివ్వబోమని, అన్ని వర్గాలను సమన్యాయం చూస్తామన్నారు. అనంతరం దుబ్బాకలో సిలిండర్ పేలి భవనం ధ్వంసమైన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం ందించారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర నాయకులు అంబటి బాలేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుభాష్‌రెడ్డి, మండల అధ్యక్షులు అంబటి శివ ప్రసాద్, అరిగె కృష్ణ, బీజేపి ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి, నాయకులు మంద అనిల్‌రెడ్డి, మచ్చ శ్రీనివాస్, పుట్ట వంశీ, గాజుల భాస్కర్, సుంకు ప్రవీణ్, భాను, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బానిసలం కాదు... మహనీయుల వారసులం

### మాదిగ రాజకీయ చైతన్య వేదిక నాయకులు గుర్రాల శ్రీనివాస్



దుబ్బాక, సెప్టెంబర్, 30, మనం న్యూస్‌: అగ్రకుల పార్టీలకు మాదిగలు బానిసలు కాదని, మహనీయుల వారసులమని మాదిగ రాజకీయ చైతన్య వేదిక నాయకులు గుర్రాల శ్రీనివాస్ అన్నారు. శనివారం అక్బర్‌పేట సమీపంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించాన మాదిగ రాజకీయ చైతన్య వేదిక కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. జాతి జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రాజకీయ పార్టీల్లో ఎమ్మెల్యే, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసి, నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్‌చ ఏశారు. ఏండ్ల తరబడి దొమ్మాట, దుబ్బాక నియోజకవర్గంలో అగ్రకులాలు పాలిస్తున్నాయని, రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా మాదిగలకు అన్ని పార్టీలు ఎందుకు అవకాశం కల్పించలేదని ప్రశ్నించారు. మాదిగ బహుజనులంతా ఆత్మగౌరవమే ఆయుధంగా మన ఓటు మనమే వేసుకుందామన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌లో ఎబిసిడి వర్గీకరించి ఎస్సీ ఉప కులాలకు న్యాయం చేయాలని పార్లమెంట్‌లో బీజేపి ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్‌చ ఏశారు. అన్ని రాజకీయ పార్టీల్లో మాదిగలనను గుర్తించి తగిన అవకాశాలుకల్పించాని కోరారు. ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ పోరాటమని గ్రహించిన సీఎంక ఏసీఆర్ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానిచ్చి బీజేపి ప్రభుత్వానికి పంపితే దానిని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కరపత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆఉబ్బాక నియోజకవర్గంలో ప్రతి మండలంలో మాదిగ రాజకీయ చైతన్య వేదిక సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డప్పు శివరాజం, దుబ్బాక కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, బొప్పాపూర్ సర్పంచ్ బండమీది బాలమణి మల్లయ్య,రామేశ్వరంపల్లి సర్పంచ్ పల్లె సుగుణ సుదర్శన్, లింగాల గల్ల పర్శరాములు, చెక్కపల్లి పద్మయ్య, ఇస్తారుగల్ల ఎల్లం, ధర్మారం కుమార్, దశరథంతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన జీతాలు వెంటనే చెల్లించాలి

### ఐఓసి కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

గజ్వేల్, సెప్టెంబర్, 30, మనం న్యూస్‌: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన రెండు వేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో మూడు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా శనివారం గజేల్ ఐఓసి ముందు ధర్నా నిర్వహించి గడా ముత్యంరెడ్డికి వినతిపత్రం అందించారు. సమస్యను డిఈఓ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారన్నారు. ఈస దర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాలలక్ష్మి మాట్లాడుతూ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విధంగా వేతనాలు అమలు చేయాలని, గుర్తింపు కార్డులు, యూనఫామ్ అందించాలన్నారు. గుడ్ల రేట్లు పెరగడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు అందరూ అప్పులపాలవుతున్నారన్నారు. జెడ్పి ఉన్నత పాఠశాలలో 9వ తరగతికి సంబంధించిన బిల్లులు సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలన్నారు. నియోజకవర్గంలోని కార్మికులందరికీ వెంటనే న్యాయం చేయాలని, లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన సంఘం నాయకులు వెంకటచారి, బాసయ్య, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, అమృత, యాదమద్మ, రెహనా, వైష్ణవి, కనకవ్వ పాల్గొన్నారు.

# మహిళలకు మరింత భరోసా

-రోల్ మోడల్‌గా సిద్దిపేట

-మహిళా రక్షణకు ప్రభుత్వం పెద్దపీట

-సిద్దిపేటలో భరోసా కేంద్రం

ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు





సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 30, మనం న్యూస్‌ః మహిళల రక్షణకు పెద్దపీట వేస్తూ ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ నూతన భవనంలోకి మారి మరింత భరోసానివ్వనుంది. సిద్దిపేట పట్టణం రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన భరోసా కేంద్రాన్ని మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర డిజిపి అంజనీకుమార్, అడిషనల్ డిజిపి షికాగోయల్, డిఐజి రమేష్ నాయుడు, పోలీస్ కమీషనర్ శ్వేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేటలో అత్యాధునిక టెక్నాలజీతో నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మహిళల సంరక్షణ కోసం సఖి, భరోసా, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లతోపాటు బాల రక్షా భవనం కలిపి ఒకేచోట ఏర్పాటు చేస్తామని తెలిపారు. బాధిత మహిళలకు వ్యక్తిగత గోప్యతతోపాటు కౌన్సిలింగ్ లీగల్ సపోర్ట్‌తో కూడిన రక్షణ లభిస్తుందన్నారు. ఇలాంటి రక్షణ వ్యవస్థ ఉందని అందరికీ తెలిసేలా చర్యలు చేపడుతామన్నారు. గోబ్రో హెట్రో కెమికల్ ముందుకు వచ్చి సిఎస్ ద్వారా రూ. 1.8 కోట్లతో నిర్మించినందుకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 752 బుక్స్‌తో ఆకర్షణ లైబ్రరీని అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు మరింత సత్వరమైన సేవలు భరోసా సెంటర్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. దేశానికే ఆదర్శంగా సిద్దిపేట జిల్లా నిలుస్తుందని డిజిపి అన్నారు. 2014లో ప్రారంభం చేసిన భరోసా, సఖి కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ రాష్ట్రం చిన్నారులు, మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిందని ఏడిజి షికాగోయల్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్మన్ రోజారాధాకృష్ణ శర్మ, మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు, డిఐజి రమేష్ నాయుడు, అడిషనల్ డిసిపిలు శ్రీనివాస్, మల్లారెడ్డి, సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి, మహిళా పోలీస్ ఇన్‌స్పెక్టర్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే సతీశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్‌క్లబ్ కోహెడ



హుస్నాబాద్,సెప్టెంబర్ 30,(మనం న్యూస్)ః హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ప్రెస్‌క్లబ్ కోహెడ సభ్యులు ఆయనను పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కోహెడ అధ్యక్షుడు తలారి అశోక్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి ప్రకాష్, ఉపాధ్యక్షులు మంద రమేశ్, పొన్నాల సంజీవ్, కోశాధికారి వడ్డేపల్లి ప్రవీణ్‌కుమార్, సహాయ కార్యదర్శులు ఆకుబత్తిని శ్రీనివాస్, పొన్నాల రవీందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, మైసంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పోలవేని కుమారస్వామి, నాయకులు లోనే మల్లేశం, తోట రాజుకుమార్, ఆవుల చిన్న మహేందర్, తదితరులున్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు

-సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో వైభవంగా శోభాయాత్ర

-అలరించిన చిన్నారుల నృత్యాలు

మిరుదొడ్డి, సెప్టెంబర్, 30, మనం న్యూస్‌ః మిరుదొడ్డి మండల కేంద్రంలోని సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేషున్ని 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 17 సంవత్సరాలుగా యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతూ వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలతోపాటు భజన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలు చూపరులను అలరింపజేశాయి. వినాయకుని వద్ద ఏర్పాటు చేసిన లడ్డు వేలంపాటలో గ్రామ ప్రజలు ఆసక్తిగా పాల్గొన్నారు. 21 కిలోల లడ్డును బండారి ప్రభాకర్ రూ.46, 116లకు, 11 కేజీల లడ్డును రూ. 40, 116లకు సాన కవిరాజు, 1 కిలో లడ్డును రూ. 27, 101లకు గడ్డం నరహరి, అదేవిధంగా లక్కీ డ్రా వేసిన లడ్డును కూడా డ్రా తీసారు. యువకులు భజన పాటలతో, చిన్నారుల నృత్యాలతో శోభాయాత్రను గ్రామ పుర వీధుల గుండా ఊరేగిస్తూ శనివారం బొమ్మరాజు చెరువులో నిమజ్జనం చేశారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ వినాయక



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తమకు సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముం సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథున్ని దర్శించుకున్న నరేష్‌కు సింహగర్జన యూత్ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు.





# ఓర్పు దయ ఉన్నోళ్లే ఉత్తములు

## చాగంటి కోటేశ్వర్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్, 30, మనం న్యూస్ ప్రతినిధిః ఓపిక, దయ ఉన్నోళ్లే ఉత్తములని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు అన్నారు. సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు జరగనున్న మానవీయ విలువలు అనే అంశంపై మొదటి రోజు చాగంటి ఓర్పు, దయ అంశాలపై ఉదాహరణలతో వివరించారు. రామాయణం, మహాభారతంలోని ప్రముఖ ఘట్టాలను ఉదహరిస్తూ సవివరంగా వివరించారు. ఏదైనా ప్రాణి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం కంటే గొప్ప మరేమీ ఉండదని, అన్ని గుణములలోకెల్లా దయ అనే గుణం గొప్పదన్నారు. గురువుకు, తల్లికి ఉన్నంత దయ ప్రపంచంలో మరెవ్వరికీ ఉండబోదన్నారు. ఇతరుల హితాన్ని కోరే ఓర్పు ఎంతో గొప్పదని, ఓర్పును మించిన శక్తి, దానం మరొకటి ఉండబోదన్నారు. గాలిపటాలు చూస్తుంటాం కానీ అవి గాలిలో ఎగురుతుంటాయి అనుకుంటాం... కానీ గాలికి ఎదురుగా నిలిచి పైకెగురుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.





దక్షిణాఫ్రికా అధ్యక్షులు జాతివివక్షతను ఎదుర్కొని కారాగారాన్ని అనుభవించి నప్పటికీ తన మంత్రి వర్గంలో తెల్లవారికి చోటిచ్చారన్నారు. ఫెయిల్యూర్ అంటే విజయానికి తొలి మెట్టని కలాం చెప్పిన విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. వేగాన్నే సవాల్ చేసిన హుస్సేన్ బోల్ట్ లాంటివాడు తన చివరి ప్రయత్నంలో ఓడిపోయాడని, ఎవరైతే గెలిచారో అతను తప్పని పరిస్థితిలో గెలవాల్సి వచ్చిందని చెప్పడం అతని పట్టుదలకు నిదర్శనమన్నారు. సిద్దిపేట ఎన్నో ధార్మిక కార్యక్రమాలకు నెలవు అని, కేదర్‌నాథ్; అమర్‌నాథ్‌లాంటి ప్రాంతాల్లో ఇక్కడి నుండి వెళ్లి వారికి కావాల్సిన ఆహారాన్ని సమకూర్చు తుండడం అత్యంత గొప్పనైన విషయమన్నారు. తాను డబ్బుల కోసమో, సత్కారాల కోసమో ప్రవచనాలు చెప్పనని, తెలిసిన నాలుగు విషయాలను ఇతరులకు చెబితే కాసింతైనా మార్పు వస్తుందనే ఆశతో మాత్రమే తన ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నామన్నారు. చాగంటి ప్రవచనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రసాదాన్ని , అల్పాహారాన్ని అందజేశారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### 19, 20 వార్డుల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

దుబ్బాక టౌన్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః ప్రజలు తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని 19వ వార్డు కౌన్సిలర్ ఎంగారి స్వప్న రాజిరెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్యలు అన్నారు. శనివారం రోజున 19, 20 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వార్డు ప్రజలతో కలిసి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వార్డు ప్రజలంతా తమ ఇంటి చుట్టుపక్కల చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగాం ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ వేణు, ప్రశాంత్, రామస్వామి, ఆర్‌పి లత, యాదమ్మ, చాట్ల లత, కామోజి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్‌గౌడ్



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మునిగడప గ్రామంలోని పెద్ద చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బాల్‌లక్ష్మి ఐలయ్య, మందాపూర్ సర్పంచ్ బిక్షపతిలతో కలిసి ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్ చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య మల్లేశం, బిజి వెంకటాపూర్‌మాజీ సర్పంచ్ సత్యానారాయణ, మాందాపూర్ మాజీ సర్పంచ్ నర్సింలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులే స్వయంగా ఉత్పత్తి చేసే స్థాయికి ఎదగాలి

### సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః రైతులు పండించిన పంటలు స్వయంగా రైతులే ఉత్పత్తి చేసే స్థాయికి చేరుకోవాలని సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం జగదేవ్‌పూర్ మండలంలోని అలీరాజ్‌పేట గ్రామంలో ఏకలవ్య ఫౌండేషన్ చిన్న రైతుల వ్యాపార సహకార సంస్థ ఆధ్వర్యంలో రైతుల ఉత్పత్తిదారుల సంస్థ వార్షిక సర్వసభ్య మహాసభ నిర్వహించారు. ఈస ంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటలను వారే స్వయంగా ఉత్పత్తి చేసే స్థాయికి చేరుకోవాలని సూచించారు. అలాగే పంటలకు బయో ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చైర్మన్ రాచమల్ల కరుణాకర్, వైస్ ఛైర్మన్ వెంకటయ్య, కార్యదర్శి బ్రహ్మచారి,ఉప కార్యదర్శి దర్గయ్య, కోశాధికారి కరుణాకర్‌రెడ్డి, బాపురెడ్డి, లలిత, నర్సింలు, మహేందర్, నర్సింలుతోపాటు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే సీఎం కేసీఆర్ లక్ష్యం

### మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి




గజ్వేల్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః ఆరోగ్య తెలంగాణ నిర్మాణం కోసమే సీఎం కే సీఆర్ కృషి చేస్తున్నారని మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి గుప్త అన్నారు. గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం వద్ద స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్మికులకు ఉచిత ఆరోగ్య హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని గ్రామాల్లో ప్రాథమిక వైద్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ కేంద్రంలో కార్పోరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని, ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలతోపాటు అత్యవసర వైద్య సేవలు అందుతున్నాయన్నారు. త్వరలోనే పాత ఆసుపత్రి వద్ద 28 కోట్లతో మాతా శిశు ఆసుపత్రిని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించు కోబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ జకీయొద్దీన్, కమీషనర్ విద్యాధర్, కౌన్సిలర్ రజిత గౌడ్, వంటేరు గోపాల్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల ద్వారా భూసారం తగ్గుతుంది

### పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః రసాయన ఎరువుల ద్వారా భూసారం తగ్గుతుందని, పూర్వీకుల సేంద్రియ ఎరువుల ద్వారా పంట విధానమే బాగుంటుందని పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య అన్నారు. శనివారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని పీస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో పాత పంటల పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య మాట్లాడుతూ హరిత విప్లవం పేరుతో పంటల ఉత్పత్తి పెరిగినప్పటికీ పర్యావరణం ఎంతో విధ్వంసానికి గురైందన్నారు. భూమిలో రెండు లేదా మూడు పంటలు వేయడం వల్ల మోనో క్రోపిన్ మూలంగా ఎన్నో కొత్త రోగాలు వస్తున్నాయన్నారు. విచ్చల విడిగా రసాయనాలు చల్లడం వల్ల భూమి నశించిపోతుం దన్నారు. కావున రసాయన రహిత సేంద్రియ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. రైతులు వారి కుటుంబానికి సరిపడా ఆహార త్పుత్తులు చేపట్టి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలుగుగడ్డ సర్పంచ్ రాజేశ్వరి రవి, నర్సింలు, పీస్ సంస్థ సిబ్బంది కొంపల్లి మహేష్, మల్లేశం, వినయ్, ముత్యం, భాగ్యలక్ష్మి,శోభ, వెంకటలక్ష్మి, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డికి లడ్డు ప్రసాదం అందజేత



గజ్వేల్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ః తీగుల్ గ్రామానికి చెందిన హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన గణపతి లడ్డును బట్టు అంజిరెడ్డి నవరాత్రి పూజలు పూర్తి చేసుకున్న ప్రత్యేక లడ్డు ప్రసాదాన్ని శుక్రవారం ములుగులో ఆయన స్వగృహంలో మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డికి యూత్ అధ్యక్షులు కొట్టాల మహేష్, సభ్యులు భానుచందర్, లక్ష్మణ్‌బాబులు అందించారు.

# ఉరకలెత్తిన అభిమానం

## - అంబరాన్నంటిన ఎమ్మెల్యే సతీశ్ జన్మదిన వేడుకలు

## - నియోజకవర్గమంతా సంబురాలు



హుస్నాబాద్,సెప్టెంబర్ 30,(మనం న్యూస్): హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ జన్మదినం కావడంతో ఆయనను కలిసేందుకు ఆయన అభిమానులు, నాయకులు, తదితరులు ఉరకలెత్తారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో, మండల కేంద్రాలతో పాటు హుస్నాబాద్ పట్టణంలోని ఆయా వార్డుల్లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాణాసంచా కాల్చి, డప్పు, చప్పుళ్ళు, నృత్యాలతో, నినాదాలతో హోరెత్తించారు. యూత్ విద్యార్థి నాయకులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ -డా.షమిత దంపతులు, ఎమ్మెల్యే కుమారుడు యువనేత ఇంద్రనీల్ కేక్ కట్ చేసారు. స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయంలో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు సమర్పించారు.





**తరలివచ్చిన గులాబీ దండు............**

ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పట్టణంలో నూతనంగా ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సతీశ్ కుమార్-డా.షమిత దంపతులను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అభిమానులు శాలువలు కప్పి పూలదండలతో సన్మానించారు. పలువురు బొకేలు, మెమొంటోలు అందజేసారు. పలువురు అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రతినిధులు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సతీశ్ కుమార్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసారు.

**శుభాకాంక్షల వెల్లువ.............**

ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా పలువురు సీఎంతో పాటు పలువురు మంత్రులు, ప్రముఖులు ఫోన్ ద్వారా అలాగే సోషల్ మీడి యా ద్వారా మెసెజ్‌ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియాలో సతీశ్‌కుమార్‌కు యూత్, విద్యార్థులు పార్టీ శ్రేణుల నుండి అభినందనలు వెల్లువెత్తాయి. ఎమ్మెల్యేతో దిగిన సెల్ఫీలు, ఫోటోలు పోస్ట్ చేసారు. ఎమ్మెల్యే బర్త్‌డే ఫోటోలు వైరల్‌గా మారాయి.



## కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దు

### టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింత ప్రభాకర్

### బిఆర్‌ఎస్‌లో చేరిన తమ్మలబాయ్

### తాండ ఉప సర్పంచ్ మోహన్ నాయక్

సంగారెడ్డి, సెప్టెంబర్, 30, మనం న్యూస్: కొండాపూర్ మండలం తమ్మలబాయ్ తండా ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి కాంగ్రెస్‌ను వీడి గులాబీ గూటికి చేరారు. తమ్మలబాయ్ తండాలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ సాదరంగా ఆహ్వానించారు. ఉప సర్పంచ్ మోహన్ నాయక్‌తోపాటు వంద మంది అనుచరులతో బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ మోహన్ నాయక్, వార్డు మెంబర్లు నెహ్రూ నాయక్, సురేష్, నాయక్, చందర్ నాయక్, లాస్య నాయక్, గణపతి నాయక్, విజయ్ నాయక్‌తోపాటు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తప్పుడు హామీఉ చేస్తుందని, తండాను ప్రత్యేక గ్రామంగా చేయించిన ఘనత తమదే అన్నారు.



# సొంతింటి కలను సాకారం చేయడమే గృహలక్ష్మి లక్ష్యం

## పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

జిన్నారం, సెప్టెంబర్, 30, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో దేశంలోనే మొట్ట మొదటి సారిగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మరో వైపు ఖాళీ స్థలం ఉంటే మూడు లక్షలు గృహలక్ష్మి పథకాన్ని అందిస్తూ సీఎం కేసీఆర్ పేదల పాలిట ఆత్మబంధువుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని మాచారం గ్రామంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను ఆయన లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలం ఉండి  ఇల్లు నిర్మించుకోలేని నిరుపేదలకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించడమే కేసీఆర్ లక్ష్యమన్నారు. మొదటివిడతలో నియోజకవర్గంలో మూడు వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రొసీడింగ్ పత్రాలు అందించినట్లు తెలిపారు. పూర్తి పారదర్శకతతో దళారు ప్రమేయం లేకుండా అర్హులైన వారికి పథకాన్ని వర్తింపజేస్తున్నామని తెలిపారు. గత 65 సంవత్సరాలలో చేయని అభివృద్ధి పదేళ్లలో చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోని ప్రతిపక్ష పార్టీలు మొసలి కన్నీళ్లు కారుస్తూ బూటకపు హామీలు గుప్పిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని గమనిస్తున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్నినిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

### -ప్యాక్స్ డైరెక్టర్ కామల్ల భూమయ్య

జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 30, మనం న్యూస్: సీఎం సహాయనిధి నిరుపేదలకు ఓ వరం అని పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య అన్నారు. మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన కొత్త శ్రీలతకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం కామల్ల భూమయ్య సహాయంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.. 30 వేల చెక్కును శనివారం స్థానిక ప్యాక్స్ డైరెక్టర్ భూమయ్య చేతు మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలయ్య, బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి జంగని బాలకృష్ణ, కరు ణాకర్‌రెడ్డి, మహేష్, ఐలయ్య కుమార్, మహేష్, అయ్యాలం రాజు,నర్సింలులు పాల్గొన్నారు.



# రెండు పంటలకు సాగునీరు

## మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 30, మనం న్యూస్: సిద్దిపేట ప్రాంతంలోని ప్రతి గ్రామంలో రెండు పంటలకు సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్





మండలం రావురూకుల గ్రామంలో నిర్మించిన పెరిక సంఘం భవనాన్ని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనం పూర్తవడం చాలా సంతోషంగా ఉందని, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పెరిక సంఘం కులస్తులందరూ సీఎం కేసీఆర్ పట్ల కృతజ్ఞతా భావంతో ఉండాలన్నారు. అనంతరం చింతమడక గ్రామంలో ఎంజేపి బాలికల గురుకుల పాఠశాలను, పాఠశాల భవనాన్ని ప్రారంభించి



మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆక్సీజన్ పార్కు నిర్మాణంలో భాగంగా అటవీ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన నెమలి పార్కును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, జిల్లా ఛైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, జెడ్పీటీసి కోటగిరి శ్రీహరి గౌడ్, సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఫంక్షన్‌హాల్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి



గజ్వేల్, సెప్టెంబర్, 30, మనం న్యూస్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలో నిర్మించిన పద్మశాలి సంఘం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ అన్నారు. శనివారం పద్మశాలి ఫంక్షన్ హాల్ ప్రారంభ పనులను పద్మశాలి సంఘం నాయకులతో కలిసి పట్టణ అధ్యక్షులు దురాగప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనగా నిర్మించిన పద్మశాలి సంఘం ఫంక్షన్ హాల్ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించడం జరుగుతందన్నారు. కావున అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కాముని మురళి, ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్, కోశాధికారి సూరం లింగం, సహాయ కార్యదర్శి గుండు లక్ష్మణ్, ఫంక్షన్ హాల్ కాంట్రాక్ట్ ఏడెల్లి శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం యువత గౌరవాధ్యక్షులుగా డబ్బా నాని ఎన్నిక



సదాశివపేట, సెప్టెంబర్, 30, మనం న్యూస్: పట్టణ పద్మశాలి సంఘం యువత గౌరవ అధ్యక్షులుగా డబ్బా నాని ఎన్నికైన సందర్భంగా టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్‌ను కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ యువత అధ్యక్షులు డబ్బా నాని మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర ఛైర్మన్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. పట్టణంలోని యువతను ఏకతాటిపై ఉండేలా కృషి చేసిన చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా రవిందర్ నగర్‌లోని ఎస్సీ బాయ్స్ యూత్‌కు మద్ధతుగా నిలిచినందుకు ఎస్సీ బాయ్స్ గణేష్ నిమజ్జనంకు తనను ముఖ్య అతిథిగా పిలిచినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న గ్రామాలు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్, 30, మనం న్యూస్ ప్రతినిధి: అమీన్‌పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాల్లో ఏడు కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లను శనివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణాలకు ధీటుగా శరవేగంగా విస్తరిస్తున్న కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. పదేళ్లలో రెండు గ్రామాలు పట్టణాల స్థాయికి చేరుకున్నాయని, నూతన కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని కాలనీలలో, గల్లీల్లో సిసి రోడ్లు అంతర్గత మురుగునీటి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ కనెక్షన్‌లు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినపుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతోపాటు జివిఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నపుడు ప్రజల సంక్షేమం కోసం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే తిరిగి కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్ల పరిస్థితులు ఉత్పన్నమవుతాయన్నారు. కావున



ప్రజలంతా ఈసారి సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దేవానందం, జెడ్పీటిసి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు కృష్ణ, నితిశ, శ్రీకాంత్, ఉప సర్పంచ్‌లు ఫహీం, జానకి జ్ఞానేశ్వర్, ఎంపిడిఓ మల్లీశ్వరి, పంచాయతీరాజ్ డిఈ సురేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడమే సీఎం లక్ష్యం

## అధునాతన వసతులతో మరో ఆసుపత్రి

## మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి గుప్త

గజ్వేల్, సెప్టెంబర్, 30, మనం న్యూస్: ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి అన్నారు. రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆరు హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని సంగుపల్లితోపాటు వివిధ ప్రాంతాలలో స్థల పరిశీలన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని గ్రామీణ వాతావరణం కలిగిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ ముట్రాజ్‌పల్లి, సంగాపూర్, రాజిరెడ్డిపల్లి, ప్రజ్ఞాపూర్, గజ్వేల్ కోట మైసమ్మ ఆలయ ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణం చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. త్వరలోనే సకల వసతులతో కూడిన మరో ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. మంత్రి హరీష్‌రావు కృషి ఫలితంగా వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో ఆరోగ్య ఉప కేంద్రాలతో పాటు బస్తీ దవాఖానాలుఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ విద్యాధర్, వైస్ ఛైర్మన్



జకీయొద్దీన్, కౌన్సిలర్లు రజిత గౌడ్, గోపాల్‌రెడ్డి, వైద్యాధికారి డా. కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.